జగిత్యాల: మానస పాఠశాలలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

జగిత్యాల టౌన్: శ్రీకృష్ణవేణి పాఠశాలలో..

జగిత్యాల టౌన్: జ్యోతి పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థినులు

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

- విద్యా సంస్థల్లో ముందస్తు సంబురాలు
- ఉత్సాహంగా ఆడిపాడిన ఉపాధ్యాయులు, విద్యార్థులు

జగిత్యాల/టౌన్/రూరల్/వెల్గటూర్/కోరుట్ల/ కోరుట్ల రూరల్/కొడిమ్యాల/రాయికల్/ మల్లాపూర్/మేడిపల్లి/ మారుతీనగర్/సారంగాపూర్/ధర్మపురి/మెట్‌పల్లి రూరల్/పెగడపల్లి/ కథలాపూర్, అక్టోబర్ 1: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, పాఠశాలల ఆవరణలో పెట్టి ఆడి పాడారు. కాగా, జిల్లా కేంద్రంలోని మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ప్రిన్సిపాల్ రజిత రావు, ఉపాధ్యాయులు, డైరెక్టర్లు రమాదేవి, మానిక రావు, శ్రీధర్ రావు, హరిచరణ్ రావు పాల్గొన్నారు. స్థానిక ఓల్డ్ హైస్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ, ఉపాధ్యాయులు రజిత, శ్రీలత, రాధిక, ఉమారాణి, అనిత, బోనగిరి దేవయ్య, రజాక్, రాజేందర్, కమలాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్, కరుణాకర్, కుమార్ పాల్గొన్నారు. శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో ప్రిన్సిపాల్ జ్యోతి, కరస్పాండెంట్ రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు దివ్య, కరుణ, ఫిరోజ్, జానకీరామ్ పాల్గొన్నారు. జ్యోతి హైస్కూల్ (ఐఐటీ అకాడమీ)లో నిర్వహించిన వేడుకల్లో పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. గ్రావిటీ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, కరస్పాండెంట్ సంధ్యారాణి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లోని కిషన్‌రావుపేట, పైడిపల్లి, గుల్లకోట, పాతగూడూర్, వెల్గటూర్, కుమ్మరిపల్లిలో గల ప్రభుత్వ పాఠశాలలతో పాటు అక్షర, విజ్ఞాన్, శ్రీచైతన్య పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ప్రధానోపాధ్యాయుడు సింగు సత్తయ్య, ఉపాధ్యాయులు చీటి భూపతి రావు, బాలే సరోజ, ఎర్రోజు అనిత, మాడ రజనీకర్ రెడ్డి, రాజేందర్, ఎండీ ఫకృద్దీన్, స్వామి, కోటేశ్వర్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, కోరుట్ల మండలం కల్లూరు శివారులోని కస్తూర్బా, ఆదర్శ పాఠశాలల్లో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో ప్రిన్సిపాళ్లు కృష్ణ మోహన్‌రావు, సుహాసిని, మోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. రాయికల్, కొడిమ్యాల మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. మెట్‌పల్లి పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. మేడిపల్లిలోని శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్, కల్వకోట, భీమారం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన వేడుకల్లో ప్రధానోపాధ్యాయుడు కటుకం సురేందర్, ఉపాధ్యాయులు సుజాత, సుధాకర్, ఉస్మాన్, సుమలత, మంజుల, శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ కుందారపు మహేందర్ పాల్గొన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు సాతారం, మొగిలిపేటలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో నిర్వహించిన వేడుకల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. సారంగాపూర్ మండలం రేచపల్లిలోని జడ్పీ ఉన్నత, విజ్జియార్ పాఠశాలలతో పాటు ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు బతుకమ్మలతో ఆటపాటలతో సందడి చేశారు. వేడుకల్లో ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్, కరస్పాండెంట్ దీటి సురేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ధర్మపురి పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రం-4లో టీచర్ మాధవీలత ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఐసీడీఎస్ సీడీపీవో వాణిశ్రీ, తదితరులు పాల్గొన్నారు. కథలాపూర్, పెగడపల్లి మండలాలతో పాటు మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల, జగ్గసాగర్, ఆత్మకూర్, వేంపేట, తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు వేంపేటలోని మార్గదర్శి కాన్వెంట్ స్కూల్‌లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కోరుట్ల రూరల్: బతుకమ్మలతో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు

ధర్మపురి: బతుకమ్మలతో ఉపాధ్యాయులు, విద్యార్థినులు

కొడిమ్యాల: తిర్మలాపూర్ ప్రాఠశాలలో బతుకమ్మ అడుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థినులు

కోరుట్ల: పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మలతో విద్యార్థినులు

డీఎస్సీలో జిల్లావాసుల ప్రతిభ

పెగడపల్లి/మేడిపల్లి/జగిత్యాల టౌన్, అక్టోబర్ 1: డీఎస్సీ ఫలితాల్లో పెగడపల్లి మండలం లింగాపూర్‌కు చెందిన తడగొండ నరేశ్ ఎస్జీటీ విభాగంలో జిల్లా స్థాయిలో 18, ఎస్సీ కేటగిరీలో జిల్లాలో మొదటి ర్యాంక్ సాధించాడు. నరేశ్‌ను గ్రామస్తులు అభినందించారు. మేడిపల్లి మండలం వల్లంపల్లికి చెందిన గౌరి అనుప్రియ జిల్లా స్థాయిలో 23వ ర్యాంక్ సాధించింది. జగిత్యాలకు చెందిన రవికుమార్ స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లిష్ విభాగంలో ప్రథమ ర్యాంక్ సాధించాడు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ప్రముఖ ప్రసిద్ధిగాంచిన కంపెనీలో, TEAM-LEADERSగా జగిత్యాల మరియు చుట్టు ప్రక్క ప్రాంతాలలో పనిచేయుటకు M/F కావలెను. Q: 10th ఆపైన. సెల్: 93930 55164.
NTK-335257
PLOTS FOR SALE
★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సర్కారు కృషి

సారంగాపూర్, అక్టోబర్ 1: గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్ఆర్ఐ పాలసీ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం బీర్‌పూర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి ఎమ్మెల్సీ పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మసర్తి రమేశ్, సింగిల్ విండో చైర్మన్ పోలుసాని నవీన్ రావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చెరుపూరి సుభాష్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

సారంగాపూర్, అక్టోబర్ 1: బీర్‌పూర్ మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబసభ్యులను మంగళవారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ మసర్తి రమేశ్, కాంగ్రెస్ నాయకుడు చెరుపూరి సుభాష్, విండో చైర్మన్ నవీన రావు, ప్రచార కమిటీ అధ్యక్షుడు జితేందర్ యాదవ్, తదితరులున్నారు.

గురుకుల విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల, అక్టోబర్ 1: పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చారు. విద్యార్థులను మంగళవారం ప్రిన్సిపాల్ బాలు, వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్, మానస, ఉపాధ్యాయులు జగన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

వెల్గటూర్, అక్టోబర్ 1: ఎండపల్లి మండలం ఉండేడ మాజీ సర్పంచ్ సుధగోని శ్రీనివాస్ తండ్రి రాజయ్య ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని మంగళవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సింహాచలం జగన్, మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం, నాయకులు రాంరెడ్డి, రాజిరెడ్డి, హరీశ్, తిరుపతి, రవి, కిరణ్, శ్రీనివాస్ తదితరులున్నారు.

అలరించిన స్వాగతోత్సవం

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 1: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఫ్రెషర్స్‌డే ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా జిల్లా ఇంటర్ విద్యాధికారి వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అంతకు ముందు కళాశాల ఆవరణలో మొక్క నాటారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆసం సంజీవ్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

సారంగాపూర్, అక్టోబర్ 1: బీర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు స్వాగతోత్సవం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్‌బాబు, కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, నాగభూషణం, మల్లయ్య, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

అంజన్నను దర్శించుకున్న ప్రముఖులు

మల్యాల, అక్టోబర్ 1: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో స్వామి వారిని మంగళవారం వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్‌రెడ్డి కుటుంబ సభ్యులతో, ఎస్సీ అశోక్‌కుమార్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ సతీమణి లక్ష్మీలావణ్య వేర్వేరుగా దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడు హరిహరనాథ్, ఇన్‌స్పెక్టర్లు ధర్మేందర్, అశోక్, స్థానాచార్యులు కఫీందర్, జగిత్యాల డీఎస్పీ రఘుచందర్, మల్యాల ఎస్ఐ నరేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్సీ

జగిత్యాల, అక్టోబర్ 1: జిల్లా కేంద్రంలోని 10వ వార్డు (లింగంపేట)కు చెందిన గంగరాజు సూర్యతేజకు ఎంబీబీఎస్ ఫ్రీ సీటు రాగా, మంగళవారం ఆయనను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సన్మానించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, మాజీ సర్పంచులు, కౌన్సిలర్, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛతా దివస్

జగిత్యాల, అక్టోబర్ 1: పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛతా దివస్‌లో భాగంగా విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రం చేసి, మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ, డైరెక్టర్ పల్లెర్ల నరేశ్, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, వెంకటరమేశ్, మునీందర్ రెడ్డి, మారుతీరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిపై చేయి చేసుకున్న అధ్యాపకుడు

కోరుట్ల, అక్టోబర్ 1: పట్టణంలోని కల్లూరు రోడ్డులో గల ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిపై అధ్యాపకుడు చేయి చేసుకున్న ఘటన సోమవారం జరిగింది. తమ కుమారుడిని అధ్యాపకుడు అకారణంగా చితకబాదాడని ఆరోపిస్తూ విద్యార్థి బంధువులు మంగళవారం కళాశాల ఎదుట ఆందోళన చేపట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆందోళనకారులను సముదాయించి పంపించి వేశారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులకు సత్కారం

మేడిపల్లి, అక్టోబర్ 1: మేడిపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు, పీఈటీలు గాజుల నిరంజన్, సురేశ్, శ్రీధర్, కిరణ్, సంధ్య, శివరంజని, శ్రీనివాస్‌ను పేరెంట్స్ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించి, మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత

కోరుట్ల, అక్టోబర్ 1: పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను గణేశ్ నవదుర్గా మండలి సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 3 నుంచి త్రిశక్తి ఆలయంలో నిర్వహించే దేవీ శరన్నవరాత్సోవాలకు హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఇక్కడ మండలి సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఆత్మీయ సత్కారం

మారుతీనగర్, అక్టోబర్ 1: వెంకట్రావుపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇటీవల ఉద్యోగోన్నతి పొందిన ఉపాధ్యాయులు మ్యాకల చంద్రశేఖర్, అల్లకట్టు సత్యనారాయణ, లోక వెంకటరమణారెడ్డికి మంగళవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆత్మీయ సత్కారం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వసంతరావు, కౌన్సిలర్ కొమిరెడ్డి జ్యోతి, శ్రీనివాస్, అంజయ్య, శ్రీకాంత్, వికాస్, సరిత, పావని, తదితరులు పాల్గొన్నారు.

సంఘాలు-కార్యవర్గం

పెగడపల్లి, అక్టోబర్ 1: వెంగళాయిపేట గ్రామంలో మంగళవారం మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిందం పరందాములు, ప్రధాన కార్యదర్శిగా తోట గంగయ్య, ఉపాధ్యక్షుడిగా పొర్తి మహేశ్, సహాయ కార్యదర్శిగా రాజుల రాజేశం, కోశాధికారిగా గురిజల రాజిరెడ్డి, రైటర్‌గా రాజుల సంతోష్, కార్యవర్గ సభ్యులుగా చెట్ల తిరుపతి, గురిజల అశోక్, తోట మల్లేశం, రవి, సంతోష్, రవి, మల్లయ్య, రమేశ్ ఎన్నికయ్యారు. సంఘం నాయకులు చిందం తిరుపతి, కట్ల తిరుపతి, శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

సారంగాపూర్, అక్టోబర్ 1: బీర్‌పూర్ మండలం నర్సింహులపల్లి గ్రామంలో మంగళవారం పద్మశాలీ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా బోగ సత్తన్న, అధ్యక్షుడిగా నరిమెట్ల సతీశ్, ప్రధాన కార్యదర్శిగా కడారి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా నరిమెట్ల రాజేశ్, కోశాధికారిగా బొద్దుల నర్సయ్యతో పాటు పలువురిని సభ్యులుగా ఎన్నుకున్నారు. అలాగే, కొల్వాయి గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షుడిగా గాజర్ల రాంచంద్రం గౌడ్‌తో పాటు పలువురిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలి

రాయికల్, అక్టోబర్ 1: రైతుల సమస్యలపై ఈనెల 4న చేపట్టే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు పన్నాల తిరుపతి రెడ్డి కోరారు. మండలంలోని సింగరావుపేట, కిష్టంపేట, ఆలూరు గ్రామాల్లో ఆయన రైతులతో సమావేశం నిర్వహించారు. ఆయన వెంట రైతు ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు రమేశ్ రెడ్డి, ఉన్నారు.

విద్యార్థులకు అభినందన

రాయికల్, అక్టోబర్ 1: అల్లీపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి హర్షవర్ధన్ ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా హర్షవర్ధన్‌ను ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు అభినందించారు.

మల్యాల, అక్టోబర్ 1: మల్యాలలోని కస్తూర్బా విద్యార్థినులు జిల్లా స్థాయి న్యూట్రిషియన్ ఫుడ్ వెల్ బియింగ్ పోటీలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రత్యేకాధికారి స్రవంతి తెలిపారు. విద్యార్థులు హర్షిణి, రష్మితశ్రీ, ఎస్ నక్షత్ర, అఖిల, అక్షిత, సాన్విత, నిఖితను ప్రత్యేకాధికారితో పాటు అధ్యాపకులు అభినందించారు.

మహనీయుల ఆశయ సాధనకు కృషి చేద్దాం

కథలాపూర్, అక్టోబర్ 1: మహనీయుల ఆశయ సాధనకు కృషి చేద్దామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని తుర్తి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీర పాండ్యా కట్ట బ్రహ్మన్న విగ్రహాన్ని మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, యువత మహనీయుల ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, ముదిరాజ్ సంఘం మండల ప్రతినిధి గండి నర్సయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కట్ట బ్రహ్మన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ఆర్థిక సాయం అందజేత

కొడిమ్యాల, అక్టోబర్ 1: పూడూర్ గ్రామానికి చెందిన జక్కుల బాబు ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబానికి గ్రామానికి చెందిన ఆదర్శ తాపీ మేస్త్రీ సంఘం సభ్యులు మంగళవారం రూ. 5 వేల నగదు అందజేశారు. ఇక్కడ సంఘ సభ్యులు గంగారాం, రాజు, అంజయ్య, మహేశ్, నర్సయ్య, తదితరులున్నారు.

పంటల సాగుపై అవగాహన

కొడిమ్యాల, అక్టోబర్ 1: పూడూర్ రైతు వేదికలో వేరుశనగ, ఇతర పంటల సాగుపై రైతులకు మంగళవారం శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవో జ్యోతి, మాజీ సర్పంచ్ రాంరెడ్డి తదితరులున్నారు.

70వ సారి రక్తదానం

జగిత్యాల, అక్టోబర్ 1: జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రానికి చెందిన కనపర్తి రవి మంగళవారం 70వ సారి రక్తదానం చేశాడు. 15 ఏళ్లుగా అత్యవసరంగా రక్తం అవసరమైన వారికి రవి రక్తదానం చేస్తున్నాడు. రవిని పలువురు అభినందించారు.

విరాళం అందజేత

సారంగాపూర్, అక్టోబర్ 1: పెంబట్లలోని బేడ బుడగ జంగాల కాలనీలో లక్ష్మీదేవి, దుర్గామాత ఆలయ నిర్మాణానికి మంగళవారం గ్రామానికి చెందిన మర్యాల రాజన్న రూ. 25,116 విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వాసం శ్రీనివాస్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

రాయికల్ వాసికి గోల్డ్ మెడల్

రాయికల్, అక్టోబర్ 1: పట్టణానికి చెందిన శ్రీపతి మారుతి హైదరాబాద్‌లోని కేంద్రీయ విశ్వ విద్యాలయం నుంచి తెలుగు సాహిత్యంలో చేసిన పరిశోధనకు గానూ బెస్ట్ థీసిస్ అవార్డుతో పాటు గోల్డ్ మెడల్ అందుకున్నాడు. మారుతిని కుటుంబసభ్యులు, గురువులు అభినందించారు.

ఏఈవోల నిరసన

కథలాపూర్/వెల్గటూర్, అక్టోబర్ 1: డిజిటల్ క్రాప్ సర్వేలోని ఇబ్బందులను పరిష్కరించాలని కోరినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి పరిష్కారం చూపకుండా తమపై అధిక ఒత్తిడి చేస్తున్నందుకు నిరసనగా మంగళవారం కథలాపూర్, వెల్గటూర్, ఎండపల్లి మండలాల ఏఈవోలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఏఈవోలు శేఖర్, హరీశ్, సంధ్య, సుష్మా, మౌనిక, మౌనిక, ఫిర్దోస్ పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 1: వెల్లుల్లలో 'ప్రయోగిల్లు' నిర్వాహకుడు ప్రవీణ్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నీ నిర్వహించారు. టోర్నీలో పది జట్లు పాల్గొనగా, మెట్‌పల్లి వాకర్స్ జట్టు ప్రథమ, ఏఎస్సార్ తండా జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. విజేతలను వెల్లుల్ల ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం నర్సాగౌడ్, పీఈటీలు కొమురయ్య, గంగాధర్, ఉపాధ్యాయులు అభినందించారు.

క్రీడా దుస్తుల పంపిణీ

మేడిపల్లి, అక్టోబర్ 1: వల్లంపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చూపగా, మంగళవారం స్థానిక పీఏసీఎస్ సీఈవో తొర్తి గోపి క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనర్సయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ ఉన్నారు.

చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డుల అందజేత

కోరుట్ల, అక్టోబర్ 1: పట్టణంలోని చిరు వ్యాపారులకు మంగళవారం జాతీయ చిరు వ్యాపారుల సమాఖ్య పట్టణాధ్యక్షుడు షాహేద్ మహ్మద్ షేక్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. సంఘం సభ్యులు హనీష్, ఇబ్రహీం, దావూద్, అహ్మద్‌ఖాన్, శ్రీనివాస్, ప్రసాద్, జ్ఞానేశ్వర్, అమీర్ ఉన్నారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ

కోరుట్ల రూరల్, అక్టోబర్ 1: అర్హులైన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షల పంట రుణమాఫీ చేస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి పేర్కొన్నారు. కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ రైతుల వివరాలు ప్రభుత్వం సేకరించి నాలుగో విడుతలో డబ్బులు విడుదల చేస్తుందని తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు పుల్లూరి వెంకటేశ్‌గౌడ్, సభ్యులు దూడ బాపురెడ్డి, అల్లాడి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు సైదు గంగాధర్, నాయకుడు పల్లపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

జగిత్యాల అర్బన్: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల అర్బన్, అక్టోబర్ 1: పట్టణంలోని దేవీశ్రీ గార్డెన్‌లో పారిశుధ్య కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. పారిశుధ్య నిర్వహణలో ఎంతో కీలకంగా వ్యవహరిస్తున్న పారిశుధ్య కార్మికులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు వచ్చేలా చూడాలని, పీఎఫ్ సౌకర్యంతో పాటు బీమా సైతం వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్, కమిషనర్ సమ్మయ్య, జగిత్యాల మాతా శిశు వైద్యశాల డాక్టర్ జైపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు దుర్గయ్య, జయశ్రీ, కాంగ్రెస్ నాయకులు గాజుల రాజేందర్, మొగిలి, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మారుతీనగర్, అక్టోబర్ 1: పట్టణంలో పారిశుధ్య కార్మికులకు మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ అక్షయ్, ఈఎస్ఈ రత్నాకర్, ఈఈ మారు విష్ణు, సీవో సోమిడి శివ, జవాన్ ముజీబ్, హెల్త్ సూపర్‌వైజర్ జగన్నాథం, నాగార్జున, ఏఎన్ఎంలు శారద, పద్మ, ఆశ కార్యకర్తలు రూప, లాస్య, రోజా, తదితరులు పాల్గొన్నారు.

రాయికల్, అక్టోబర్ 1: పట్టణంలో పారిశుధ్య కార్మికులకు పీహెచ